



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 17 ఏప్రిల్ 2025


# హెూటళ్లు, రెస్టారెంట్లపై తనిఖీలు



ఎంజీ ఫుడ్ కోర్టులో కుళ్లిన చికెన్

- ఎంజీ ఫుడ్‌కోర్టులో కుళ్లిన చికెన్, గుడ్లు
- ఎంజీ ఫుడ్ కోర్టు నిర్వాహకులకు రూ.5వేలు జరిమానా
- హెూటళ్లను శుభ్రంగా ఉంచకపోతే సీజ్ చేస్తాం
- మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారి మణిహారిక

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16) ః చేవెళ్ల మున్సిపల్ అధికారులు బుధవారం దుకాణాలు, హోటళ్లు తదితర వ్యాపారాల దుకాణాల ముందు రోడ్డుకు అడ్డంగా ఉన్న బోర్డులు, ప్లెక్సీలు, దిమ్మెలు, ర్యాంప్‌లను జేసీబీల సహాయంతో తొలగించారు. దీంతో పాటు పలు హోటళ్లలో ఆహార పదార్థాలను తనిఖీ చేయగా చేవెళ్లలోని షాబాద్ చౌరస్తాలో ఉన్న ఎంజీ ఫుడ్‌కోర్టులో కుళ్లిపోయిన చికెన్, గుడ్లు, కూరగాయలు, ఆహారంలో వేసే వస్తువులు, సామాగ్రి అపరిశుభ్రంగా ఉండడంతో మున్సిపల్ అధికారులు హోటల్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేసి రూ. 5వేలు జరిమానా విధించారు. ప్రజలు తినే ఆహారాల పట్ల అపరిశుభ్రం, కల్తీ చేస్తే హోటల్ సీజ్ చేయడంతో పాటు యాజమానులపై కేసులు, జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. మున్సిపల్ పరిధిలో వారంలో ఒక్కరోజు తనిఖీలు చేయడం జరుగుతుందని, హోటళ్లు, రెస్టారెంట్‌లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో టౌన్‌ప్లానింగ్ అధికారి మనిహారిక, మున్సిపల్ అధికారులు అమరేందర్‌రెడ్డి, చంద్రకాంత్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



ఫుడ్‌కోర్టులో తనిఖీ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

# ప్రభుత్వ పాఠశాలలో పెచ్చులూడి పడిన పైకప్పు

-ఒకటవ తరగతి విద్యార్థినికి తీవ్ర గాయాలు

-ఎంఈఓ పర్యవేక్షణ లేకపోవడమే అంటున్న ప్రజలు

-మున్నూర్ సోమవారం పాఠశాలలో ఘటన






ధారూర్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16): ప్రభుత్వ పాఠశాల పైకప్పు పెచ్చులూడి ఒకటవ తరగతి విద్యార్థిని గాయాల పాలైన ఘటన బుధవారం మండల పరిధి లోని మున్నూరు సోమవారం గ్రామంలో చోటు చేసుకుంది. మిగతా 2లో

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**లబ్ధిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16): ప్రజాసంక్షేమం, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన దాదాపు 33 మంది లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరుచేసిన 16 లక్షల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ఔన్నత్యాన్ని కాపాడుకోవాలి

**- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16): కొత్తూరు మండల పరిధిలోని మక్తగూడ, గూడూరు, మల్లాపూర్ గ్రామాలలో కొత్తూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొంగల్ల హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడుని పేర్కొన్నారు. సామాజిక ఆర్థిక రాజకీయ అందరికీ సమానస అవకాశాన్ని అందించడానికి రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లతోనే తాను ఒక ఎమ్మెల్యే స్థాయికి ఎదిగానని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల వల్లనే మనందరికీ సమాన అవకాశాలు లభిస్తున్నాయని వీర్లపల్లి వివరించారు. ప్రపంచ దేశానికి అంబేద్కర్ ప్రపంచ మేధావిగా గుర్తిస్తే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వం అంబేద్కర్ ని ఆ స్థాయి నుంచి గుర్తించడం ఆగ్రం వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మనవాదుల కుల వ్యవస్థను పాటిస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతుంది కాబట్టి అంబేద్కర్ను గొప్ప నాయకుడిగా చూడలేకపోతున్నారని అన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ జై భీమ్ జై బాబు జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని స్పష్టంగా చేశారు. అహింసావాదంతో పోరాడి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహానీయుడు మహాత్మా గాంధీకి దేశంలో నేడు అవమానం జరుగుతుందని, ఇది చాలా దురదృష్టమైన చర్య అని వీర్లపల్లి విచారం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై ఉందని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, ఉమ్మడి మండలల మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి అందే మోహన్, షాద్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, షాద్ నగర్ మునిసిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్నయ్య బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు బాలరాజు గౌడ్, కాంగ్రెస్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కరోళ్ళ సురేందర్, నందిగామ మండల కాంగ్రెస్‌అధ్యక్షులు జంగా నర్సింహ్మా, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు శ్రీకాంత్ రెడ్డి, అంబటి ప్రభాకర్, జితేందర్ రెడ్డి, ఇబ్రహీం, రఘునాయక్, సాయిలు, కొమ్ము క్రిష్ణ, కుమారస్వామి గౌడ్, కావలి క్రిష్ణ, తుపాకుల శేఖర్ ,దయానంద్ గుప్తా, శ్రీరాములుయాదవ్, జంగారి రవి, మోడీ దర్శర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 21,22న భవన నిర్మాణ కార్మిక రాష్ట్ర మహాసభలు



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16) : తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం 4వ మహా సభలు ఏప్రిల్ 21,22 తేదీల్లో శంషాబాద్ ఎంఎంఆర్ గార్డెన్లో నిర్వహించనున్నట్లు ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ అన్నారు. మహాసభ ప్రారంభానికి ముందు భవన నిర్మాణ కార్మికులచే భారీ ప్రదర్శన బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు భారీ ఎత్తున ఈ మహాసభలకు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భారత దేశంలో నిర్మాణ రంగం చాలా కీలకమైంది ఈ రంగంలో దేశవ్యాప్తంగా 10 కోట్ల మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారు వీరి సంక్షేమం కోసం సీఐటీయూ పోరాటం వల్ల 1998లో నాటి యుడిఎఫ్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం చట్టం తీసుకు వచ్చిందన్నారు. 2014లో బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం పోరాడి తెచ్చుకున్న కార్మిక చట్టాలను కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా మార్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేస్తున్నట్లు వారు తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు తదితర అంశాలపై 22న శంషాబాద్లో జరుగనున్న భవన నిర్మాణ కార్మికుల మహాసభలో డిమాండ్లతో కూడిన తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. అందుకు ఏప్రిల్ 21 22న శంషాబాద్లో జరుగనున్న భవన నిర్మాణ కార్మికులు మహాసభలను అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి పానుగంటి పర్వతాలు, జిల్లా అధ్యక్షులు కే. రామస్వామి, మహా సభల జిల్లా కార్యదర్శి కన్నెగారి నర్సింహా రెడ్డి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి నర్రగిరి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారమందిస్తా

★ పెంజర్ల అనంతపద్మనాభస్వామి ఆలయ నూతనకమిటి ప్రమాణస్వీకారోత్సవంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూర్, మేజర్న్యూస్ (ఏప్రిల్ 16): అనంత పద్మనాభస్వామి దేవాలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారమందిస్తానని షాద్నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్రప్రభుత్వరంగసంస్థల ఛైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూర్ మండలం పెంజర్ల గ్రామంలోని అనంత పద్మనాభస్వామి దేవాలయ నూతన కమిటి ఛైర్మన్ పదవీ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్రెడ్డి, మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధి కమిటీ నూతన ఛైర్మన్గా బి.అనితరెడ్డి, దేవాలయ అభివృద్ధి కమిటి సభ్యులు పద్మారెడ్డి, కె రమేష్, డి.రమేష్, పి.శంకర్ యాదవ్లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పిటిసిలు నూతన కమిటిని అభినందించారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ అగ్గనూర్ విశ్వం, ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు కొంకళ్ల చెన్నయ్య, రఘునాయక్, బాబర్ అలీఖాన్, బాలరాజు గౌడ్, చల్ల శ్రీకాంత్రెడ్డి, ఇబ్రహీం, జాంగారి రవి, జంగా నర్సింహులు, చంద్రపాల్ రెడ్డి, తుపాకుల శేఖర్, ముబారక్, ఖదీర్, అనిల్, రాయికల్ శ్రీనివాస్, బుద్ద నర్సింహ్మ అంబటి ప్రభాకర్, యెన్నం శ్రీధర్ రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్పామ్ సాగుతో అధిక లాభాలు – ఏడీఏ అరుణ, ఉద్యాన శాఖ అధికారి నవీన



మంచాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16) : ఆయిల్పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని ఏడీఏ అరుణ, ఉద్యాన శాఖ అధికారి నవీన అన్నారు. బుధవారం ఆరుట్ల రైతువేదికలో ఆయిల్ వ్యాల్యూ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆయిల్పామ్ సాగుచేయాలనుకునే రైతులకు మొక్కలకు 90 శాతం రాయితీ, డ్రిప్ ఏర్పాటుకు 80 శాతం నుండి రాయితీవస్తుందన్నారు. మొక్కలు ఎదిగే వరకు నాలుగేళ్ల వరకు ఎకరానికి రైతుకు రూ. 4200 చొప్పున ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఒక్కసారి మొక్కలు నాటితే పంట మొదలైనప్పటి నుండి 30ఏళ్ల పాటు రైతు దిగుబడి పొందుతాడన్నారు. పంట మార్కెటింగ్కు దిగులు చెందాల్సిన అవసరం లేకుండా కంపెనీ వారే పంటను కొనుగోలు చేసుకుంటారన్నారు. ఈ పంటలో అంతరపంటలు సాగుచేసుకోవచ్చన్నారు. దీని ద్వారా అదనపు ఆదాయం కూడా పొందవచ్చన్నారు. మండలంలో 113 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు అయినట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు వెంటనే వ్యవసాయ, ఉద్యాన అధికారులను కానీ, కంపెనీ వారిని కానీ సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ వ్యాల్యూ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ రాంమోహన్, ఏఈవోలు సాయివాణి, లింగస్వామి, ఆయిల్ వ్యాల్యూ కంపెనీ ఏరియా మేనేజర్ ప్రమోద్ కుమార్, ఆయిల్ వ్యాల్యూ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ వికాస్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపిలను నియంత్రించండి : డిఎంహెచ్వోకు వైద్యుల వినతి

షాద్నగర్, మేజర్న్యూస్ (ఏప్రిల్ 16): షాద్నగర్ పట్టణంలో ఆర్ఎంపిల వ్యవహారశైలిని పూర్తిగా నియంత్రించాలని, ఆర్ఎంపిలకు సంబంధించిన పలు విషయాలను ఇండియన్ మెడికల్ అసోషియేషన్ షాద్నగర్ అధ్యక్షుడు నాగవర్ధన్ రెడ్డి క్వాలిఫైడ్ వైద్యులతో కలిసి జిల్లా వైద్య అధికారి దృష్టికి తీసుకువెళ్లారు. బుధవారం డిఎంహెచ్వోను కలసిన క్వాలిఫైడ్ వైద్య బృందం డిఎంహెచ్వో వెంకటేశ్వర రావ్ను కలసి వినతి పత్రం అందించారు. గ్రామీణ ప్రాంతంలో వైద్య ఆరోగ్య సలహాదారులుగా ఉంటే ఆర్ఎంపిలు పట్టణ ప్రాంతాల్లో దుకాణాలు తెరచి పరిమితికి మించి వైద్యం చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ఆర్ఎంపిల సూచనల మేరకు ల్యాబ్లలో పరీక్షలు నిర్వహించకుండా నియంత్రించాలని కోరారు. మెడికల్ షాపుల్లోనూ క్వాలిఫైడ్ డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వకుండా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు స్పందించిన డిఎంహెచ్వో ప్రభుత్వ నిబంధనలు అనుగుణంగా ఆర్ఎంపిలు, మెడికల్ షాపులు, ల్యాబ్ లు కొనసాగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలలో పెచ్చులూడి పడిన పైకప్పు

**మొదటిపేజీ తరువాయి...** వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని మున్నూర్ సోమారం గ్రామంలో అప్పర్ ప్రైమరీ యుపిఎస్ ప్రభుత్వ పాఠశాల ఉంది. ఏడవ తరగతి వరకు ఉన్న ఈ పాఠశాలలో 83 మంది విద్యార్థులు చదువుతున్నారు 6 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఈ పాఠశాల 1952,1953 సంవత్సరంలో ఒక గదితో ప్రారంభమై 1974లో మరికొన్ని అదనపు గదులతో ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ ఆ తర్వాత స్కూల్ ప్రారంభమైంది. అప్పటినుంచి ఇప్పటివరకు పాఠశాలలో కొత్తగా తరగతి గదులు నిర్మించలేదు. పాఠశాల శిథిలావస్థలోకి వెళ్ళింది. ఈ మధ్య పాఠశాలకు పెయింటింగ్ వేయడంతో పాటు ఏసిసి కింద పాఠశాలలో కరెంట్ సౌకర్యం, టాయిలెట్లు రెండు గదులపై స్లాబ్లు నిర్మించినట్లు గ్రామ ప్రజలు,పాఠశాల హెడ్మాస్టర్ సరస్వతి వెల్లడించారు. ఇదిలా ఉంటే బుధవారం ఉదయం 8 గంటలకు ఎప్పటిలాగే విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యారు. ఈ సమయంలో అనుకోకుండా ఒకటవ తరగతి గదిలో స్లాబ్ లో గల రాడ్డు ఒకటి సన్నగా అవడంతో ఒక్కసారిగా విరిగిపోయింది. బెంచ్ పై పడి అక్కడ నుంచి ఎగిరి చిన్నారిని శిరీష పై పడటంతో తలపై చెవి వెనుక భాగంలో కాళ్లకు తగిలి గాయాలయ్యాయి. సకాలంలో స్పందించిన పాఠశాల హెడ్మాస్టర్ సరస్వతి జిల్లా కేంద్రంలోని మా శారద హాస్పిటల్కు విద్యార్థినిని తీసుకు వెళ్లి చికిత్స అందించారు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి చిన్నారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గాయాలు తప్ప పెద్ద ప్రమాదం జరగలేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరిన తరగతి గదుల స్థానంలో కొత్త గదులు నిర్మించి విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని వారి తల్లిదండ్రులు కోరుచున్నారు.

# ఫోటోసెషన్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్విప్



చేవెళ్ల, మేజర్న్యూస్ (ఏప్రిల్ 16) :చేవెళ్ల పట్నం మహేందర్రెడ్డి జనరల్ ఆసుపత్రి, వైద్య కళాశాలలో ఫ్రీ కన్వకేషన్ డే సందర్భంగా మొదటి బ్యాచ్ 2019విద్యార్థుల సమ్మేళన ఫోటో సెషన్లో విద్యార్థులతో కలిసి తెలంగాణ ప్రభుత్వ చీఫ్విప్ పట్నం మహేందర్రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ సంతోష్రెడ్డి, డీన్ జోయారాణి తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మృతి

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16) : మండల పరిధిలోని నోముల గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నల్లనాగుల కరుణాకర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. కరుణాకర్ రెడ్డి మృతి చెందిన విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఏర్పుల చంద్రయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చీరాల రమేష్ బుధవారం పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు. కరుణాకర్ రెడ్డి సోదరుడు నల్లనాగుల రాంరెడ్డి గతంలో మంచాల పిఏసిఎస్ ఛైర్మన్గా పనిచేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ దండేట్కర్ రవి, బీఆర్ఎస్ నాయకులు ఆకుల యాదగిరి, బత్తుల కరుణాకర్ రెడ్డి, పల్లాటి యాదయ్య, చింతపల్లి సురేందర్ రెడ్డి, పల్లాటి శ్రీనివాస్, టీడీపి నాయకులు చింతకింది చక్రపాణి, మంగళారం రాములు, నల్ల నర్సింహా, బీఆర్ఎస్ నాయకులు చింతకింది విరేష్ ముదిరాజ్, మంగళారం నాగరాజు, తదితరులు ఉన్నారు.

## ఊరెంటితండాల్లో

# గాలి వాన బీభత్సం ...

- విరిగిన నాలుగు విద్యుత్ స్థంబాలు ... తెగి పడిన విద్యుత్ వైర్లు
- ఊరేంటితండా, బాయిమీది తండా, అడ్కిచెర్ల గ్రామాలకు కరెంటు సరఫరా బంద్
- వెంటనే విద్యుత్ సమస్యను పరిష్కరించాలని తండా వాసులు వినతి



**పెద్దేముల్, మేజర్ న్యూస్(ఎప్రిల్ 16 ):** కర్ణాటక రాష్ట్ర సరిహద్దు ... వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రానికి సుమారు ఇరువై కిలో మీటర్ల దూరంలోని ఊరేంటితండాల్లో బుధవారం సాయంత్రం సుమారు ఇరువై నిమిషాల పాటు గాలి వాన బీభత్సంతో నాలుగు విద్యుత్ స్థంబాలు విరిగి, కరెంటు వైర్లు తెగి, ట్రాన్స్ ఫార్మర్ కింద పడి మూడు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలచిపోయిన సంఘటన పెద్దేముల్ మండలంలో సాయంత్రం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఊరెంట్టి తండా వాసులు, విద్యుత్ సిబ్బంది తెలసిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దేముల్ మండల ఊరెంటితండాల్లో సాయంత్రం సుమారు 4 గంటల నుండి 4.30 నిమిషాల వరకు గాలి వాన బీభత్సంతో గ్రామ సమీపంలో మూడు విద్యుత్ స్థంబాలు,రతన్ సింగ్ రైతు పొలంలో 11కెవి విద్యుత్ స్థబంతో పాటు ట్రాన్స్ ఫార్మర్ కింద పడి విద్యుత్ వైర్లు తెగిపడి విద్యుత్ సరఫారా నిలచిపోయింది. దీంతో ఏలాంటి ప్రమాదం జరుగలేదు.వెంటనే మాజీ ఎంపీటీసీ సభ్యుడు ధన్సింగ్తో పాటు పలువురు రైతులు విద్యుత్ తాండూరు ఏడి శంకర్, పెద్దేముల్ ఏఈ రఘువీర్, అక్కడి లైన్ మెన్ సురేష్ కు సమాచారం ఇవ్వడంతో వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి కరెంటు వైర్లు కట్ చేసి కరెంటు సరఫరాను నిలపివేశారు. స్థంబాలు విరిగి పడటంతో సుమారు ఊరేంటితండా, బాయిమీదితండా,అడ్కిచెర్ల గ్రామాలకు గురువారం రాత్రి విద్యుత్ సరఫరా నిలచిపోతుందిని లైన్మెన్ సురేష్ తెలియచేశారు. ఈ విషయాన్ని మండల ఏఈ కి పిర్యాదు చేయడంతో గురువారం ఉదయం విరిగిన విద్యుత్ స్థంబాలతో పాటు కరెంటు వైర్లు, ట్రాన్స్ ఫార్మర్ మర్మత్తులు చేయడం జరుగుతుందని విద్యుత్ అధికారులు తెలియచేశారు. గురువారం ఉదయం వెంటనే విద్యుత్ మరమ్మత్తులు చేసి తాగునీటి సరఫంరాకు అంతరాయం కలుగకుండా చూడాలని మాజీ ఎంపీటీసీ సభ్యుడు ధన్సింగ్ విద్యుత్ అధికారులను కోరాడు.



## ప్రధాని కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారు....

### డిసిసి అధ్యక్షులు టి. రామ్మోహన్ రెడ్డి

**వికారాబాద్, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 16(:**




కాంగ్రెస్ పెద్దలకు కేసులు పెట్టి ప్రధాని కుట్రలకు పాల్పడుతున్నారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు,పరిగి ఎమ్మెల్యే రామ్ మోహన్ రెడ్డి అన్నారు. బుధవారంవికారాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేషనల్ హెరాల్డ్ కేసు నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కేసులో కాంగ్రెస్పార్టీ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లను చార్జిషీట్ లో చేర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ప్రధాని నరేంద్ర మోడీ కుట్రపూరిత చర్యలకు వ్యతిరేకంగా ఈ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఇది రాజకీయ వేధింపులకు నిదర్శనమన్నారు. మా నాయకులను తప్పుబట్టే హక్కు ఎవరికి లేదని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి కార్యకర్త ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, నాయకులు చిగ్గులపల్లి రమేష్, రాజేందర్ రెడ్డి,రామచంద్రారెడ్డి, ముక్తార్ షరీఫ్, శ్రీనివాస్ గౌడ్, బొండాల శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి, రెడ్యానాయక్, సుధాకర్ గౌడ్,మురళి, మదుకర్, జగయ్య, యాదగిరి, వసంత్, మలె లక్ష్మణ్, మల్లేశం, బుచ్చయ్య, చాపల శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వనంల ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహొత్సవం

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16)**

కుల్కచర్ల మండల పరిధిలోని తీర్మలాపూర్ గ్రామంలో వనంల ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహొత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. బుధవారం అమ్మవారి విగ్రహానికి జలాధివాసం, హొమం, పూజా కార్యక్రమం నిర్వహించారు. నేడు ధాన్యాధివాసం, హొమం సాయంత్రం అమ్మవారిని ఊరేగింపు నిర్వహించనున్నారు. శుక్రవారం ఉదయం విగ్రహ ప్రతిష్టాపన, హొమం, పోతురాజు విగ్రహ ప్రతిష్టాపన సాయంత్రం బోనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఇంటింటికి జై బాబు, జై భీమ్ జై సంవిధాన్ బిజెపి

# ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలపాలి....



- కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయాలి
- తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి

**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16):** వాస్తవాలను ప్రజలకు తెలియ చెప్పేందుకే జై బావు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం చేపట్టామని మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి తెలిపారు.. అధిష్టానం నిర్ణయించిన సీఎం రేవంత్ రెడ్డి తాండూర్ శాసనసభ్యులు బు య్యాని మనోహర్ రెడ్డి పిలుపు మేరకు తాండూర్ మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నే నాగప్ప ఆధ్వర్యంలో జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ.... జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించి అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా ప్రచారం నిర్వహించాలన్నారు.దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని అన్నారు. జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎవరు ఎంత పని చేస్తున్నారు అనేది పరిశీలిస్తున్నారని కావున కార్యక్రమం పూర్తి అయ్యేవరకు ప్రతిదీ పరిశీలించి అధిష్టానానికి నివేదిక ఇవ్వడం జరుగుతుంది . కాబట్టి ప్రతి ఒక్కరు పని చేయాలని కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉన్న దూరాన్ని తగ్గిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి మనం చేసిన పనులను ప్రజలకు వివరించడానికి ఉపయోగపడుతుందని అన్నారు , తద్వారా రాబోయే, గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రాంచేంద్రారెడ్డి, హరిశ్వర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, రాసనం మలరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి,సిరిగిరిపేట వెంకటయ్య, , గిరిజన సంఘ నాయకులు చేరణ్, భీచిరెడ్డి, విజయ్ కుమార్, బి. రాములు, ఎం. రాములు, ఆశన్న,మోహన్, బద్రి నాయక్, ఈ వెంకట్ రాములు, గణపురం వీరప్ప, ఇంటింటా ఆశన్న, అన్నసారం బాలు, రాజశేఖర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే వారికి బుద్ధి చెప్పండి

– ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి










ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16): అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీసేవారికి బుద్ధి చెప్పాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆమనగల్లు మండలం రామునుంతల తండాలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ప్రజాస్వామ్య పరిరక్షణ పాద యాత్రను నిర్వహించారు. పాదయాత్రలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మతతత్వ శక్తులు రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ను అవమాన పరిచే రీతిలో వ్యాఖ్యలు చేస్తు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే రీతిలో వ్యవహరిస్తున్నారని వారి వ్యాఖ్యలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ పరిరక్షణ అన్నది నినాదం కాదని ప్రతి ఒక్కరి బాధ్యత అని చాటి చెప్పడానికే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పనులను చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు రాష్ట్ర ప్రభుత్వం పై అసత్య ప్రచారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ప్రతిపక్షాలు ప్రభుత్వం పై చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన, ఎస్సీ వర్గీకరణ, బిసి రిజర్వేషన్లు అమలు చేస్తుందని తెలిపారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను అమలు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గీత నరసింహ,ఇంచార్జ కొత్త కుర్మ శివకుమార్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, పర్వతాలు, గుర్రం కేశవులు, ఎగిరిశెట్టి సత్యం, రచ్చ శ్రీరాములు, ఆనంద్, విజయ్, ఖాదర్, కృష్ణ నాయక్, బలరాం, పంతు, జంగయ్య పోలెపల్లి శ్రీనివాస్ రెడ్డి, అనిత విజయ్, శ్రీకాంత్, వసుపుల శ్రీశైలం, అంజన్ రెడ్డి, అరవింద్, మహేష్, ఫరీద్, నాజర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరైన జీవన్‌రెడ్డి

### –జీవన్‌రెడ్డిని 2గంటల పాటు విచారించిన సీఐ



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16) ః భూకబ్జా ఆరోపణ కేసులు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ నాయకులు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి బుధవారం చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. చేవెళ్ల మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామంలోని సర్వే నెం.32,37,38లో సామ దామోదర్‌రెడ్డికి సంబంధించిన 14ఎకరాల భూమి విషయంలో 2024 మే 28న కేసు నమోదైంది. కమర్షియల్‌కు సంబంధించిన ప్లాట్లు, భూమి చూపించి ఎంఓయూ వ్రాసుకుని డబ్బులు ఇవ్వలేదని మాజీ ఎమ్మెల్యేతో పాటు భార్య రజిత, తల్లి రమాబాయిలపై కేసు నమోదైంది. తమ సొంత భూమిలోకి రానివ్వకుండా బెదిరించారని, అక్కడ ఉన్న గుడిలో పూజలు చేయించకుండా దాడులు చేయించారని చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో సామ దామోదర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. జీవన్‌రెడ్డి తల్లి, భార్యకు బెయిల్ రాగా జీవన్‌రెడ్డికి బెయిల్ మంజూరు కాలేదు. సుప్రీం కోర్టులో అప్పీల్ చేయడంతో పోలీసులకు సహకరించాలని అర్డర్ ఇవ్వడం జరిగింది. ఈనెల 13న చేవెళ్ల పోలీసులు నోటీసులు ఇవ్వడంతో బుధవారం చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌కు హాజరయ్యారు. ఈకేసుకు సంబంధించి సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు చేవెళ్ల సీఐ భూపాల్‌శ్రీధర్ సమక్షంలో మధ్యాహ్నం 12గంటల నుంచి 2గంటల వరకు విచారించారు. కేసుకు సంబంధించిన ప్రశ్నలకు జీవన్‌రెడ్డి సమాధానం చెప్పినట్లు సీఐ తెలిపారు. భూమి ఎప్పుడు కొనుగోలు చేశారు, ఎన్ని ఎకరాలు కొన్నారు, ఎంతమంది పేరుమీద రిజిస్ట్రేషన్ చేశారు, భూమి కొనుగొలులో ఇంకా ఎవరైనా ఉన్నారా, ఎకరానికి ఎంత చెల్లించారని సుధీర్ఘంగా ప్రశ్నించినట్లు సమాచారం. జీవన్‌రెడ్డిని విలేకర్లు వివరాలు అడుగుతుండగా కాంగ్రెస్ ప్రభుత్వంలో అక్రమ కేసులు బనాయిస్తున్నారని సమాధానం చెప్పుతూ కారు ఎక్కి వెళ్లిపోయారు.

## మండలంలో నేటి నుండి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు పంపిణీ

– మాడ్గుల మండల పశువైద్యాధికారి డాక్టర్ శంకర్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16): పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గురువారం నుండి మే నెల 2వ తేది వరకు పశువులకు ఉచితంగా గాలికుంటువ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేయనున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ పి. శంకర్ కోరారు. మండలంలోని మాడ్గుల, ఇర్విన్ పశువైద్య కేంద్రాలకు చెందిన రెండు బృందాలు అన్ని గ్రామాలలో పశుసంతతికి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ కార్యక్రమ వివరాలను డాక్టర్ శంకర్ తెలుపుతూ రైతులు, పాడిరైతులు, పశుపోశకులు ఈ అవకాశాన్ని సద్వినీయోగం చేసుకోవాలని కోరారు.

## ఇర్విన్ గ్రామపంచాయతి దుకాణాలకు వేలం పాట



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16): మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామపంచాయతికి చెందిన 3 షట్టర్లకు బుధవారం గ్రామపంచాయతి ప్రత్యేక అధికారి, మండల ఇంచార్జ్ ఎంపిడిఓ వేజన్న, పంచాయతి కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో వేలం పాట కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతి ఎదుట నిర్వహించిన ఈ వేలం పాటలో మొత్తం 4 షట్టర్లలో ఒక షట్టర్‌ను గ్రామపంచాయతి సామాగ్రి నిల్వ కొరకు రిజర్వ్ చేసుకోగా మూడు షట్టర్లకు వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి షట్టర్‌కు 2023– 2025 రెండు సంవత్సరాలకు 69వేల రూపాయలు కాగా బుధవారం 2025 మే1 నుండి 2026 ఏప్రిల్ 30 వరకు యేడాది కాలానికి నిర్వహించిన వేలం పాటలో 35వేల 500 రూపాయలకు జంపుల వెంకటయ్య దక్కించుకున్నారు.అదే విధంగా రెండో షట్టర్‌ను గడిచిన రెండేళ్ళకు గాను 92వేల రూపాయలు కాగా యేడాది కాలానికి గాను 50వేల రూపాయలకు పగిడిమర్రి సత్యనారాయణ దక్కించకున్నారు. అదేవిధంగా 4వ షట్టర్‌ను గత రెండేళ్ళ కాలానికి 69వేల రూపాయలు కాగా యేడాది కాలానికి నిర్వహించిన వేలంలో 38వేల 500 రూపాయలకు స్థానిక మారం రాములు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, వేలంపాటలో షట్టర్లు దక్కించుకున్నవారు పాల్గొన్నారు.

## పేదవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగం



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16)ః పేదవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగ పడుతుందని రామక్రిష్ణారెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని శివాజినగర్ కాలనీకి చెందిన కె. నాగజ్యోతి గత కొంత కాలంగా ఆనారోగ్యంతో భాదపడుతూ ఆసుపత్రిలో చికిత్స పోందుతుండడంతో చాలి చాలని డబ్బుల తో భాదపడుతుండగా ముఖ్యమంత్రి సహయ నిధి కింద దరఖాస్తు చేసుకొగా భాదితురాలికి వైద్య ఖర్చుల నిమిత్తం 60వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ఆద్వర్యంలో స్థానిక మాజీ కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి భాదితురాలికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాలల నరేష్, నార్సింగి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్దొలు శ్రీరాములు, మార్కెట్ కమిటి డైరెక్టర్స్ కుమార్, లక్ష్మి శ్రీ, నాయకులు శ్రవణ్‌కుమార్, విజయరెడ్డి, శివగంగ, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో ఊరెళ్లను అభివృద్ధి చేస్తాం

–కర్నె శివప్రసాద్, ఎండీ జహంగీర్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16) ఃఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఊరెళ్ల వార్డును అభివృద్ధి చేస్తామని చేవెళ్ల మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ సర్పంచ్ ఎండీ జహంగీర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఊరెళ్ల వార్డులోని ఎస్సీ కాలనీలో రూ. 5లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో పరిష్కరిస్తామన్నారు. గ్రామంలోని ప్రతి కాలనీలో అండర్ డ్రైనేజ్ సీసీ రోడ్డు పనులకు మరిన్ని నిధులు మంజూరు చేయించి పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామనన్నారు. ఈకార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బండ్ల రవి, చాన్‌పాషా, చాకలి రవి, బ్యాగరి యాదయ్య, సంజీవయ్య, ఏర్పుల రాజు, బాయికాడి యాదయ్య, కరికె శ్రీపాల్, గంగారం ఆశోక్, మహిళలు, గ్రామస్తులు ఉన్నారు.

# ప్రజలందరూ ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలి

## ➩ శరీరంలో వచ్చే మార్పులను అశ్రద్ధ చేయవద్దు

## ➩ ప్రముఖ కాన్సర్ స్పెషలిస్ట్ డా.సి.ఎన్ శ్రీకాంత్




**యాలాల మేజర్ న్యూస్:(ఏప్రిల్ 14)**

తాండూరు కాన్సర్ పై అవగాహన సదస్సులో కాన్సర్ రకాలు,కారణాలు, నివారణ మార్గాలను సూచించి,ప్రజల సందేహాలను నివృత్తి చేసిన డాక్టర్లు. తాండూరులో ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్ నందు %×హీూ% తాండూరు మరియు యువజాగృతి ఆధ్వర్యంలో కాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది, ఈ సదస్సులో హైద్రాబాద్ యశోద హాస్పిటల్ ప్రముఖ కాన్సర్ నిపుణులు డా. సి.ఎన్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఆరోగ్యంపై ప్రజలందరూ జాగ్రత్త వహించాలి అని,శరీరంలో వచ్చే మార్పులను అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించాలి అని,మన దేశంలో కాన్సర్ వేగంగా ప్రబలుతుందని ముఖ్యంగా మన అనారోగ్య జీవనశైలి, దురలవాట్లు కాన్సర్ కు దారితీస్తున్నాయి అని పొగాకు,గుట్కా వాడకం కాలుష్యం,కల్తీ ఆహార పదార్థాల ద్వారా మరియు వంశపారంపర్యంగా కాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయి అని అవగాహన కలిగి ఉండడం ప్రారంభ దశల్లోనే గుర్తించడం ద్వారా కాన్సర్ కు చికిత్స అందించి నయం చేయవచ్చు అని కీమోథెరపీ,రేడియోథెరపి మరియు ఇతర పద్ధతుల చికిత్స అందించవచ్చు అని, కాన్సర్ వచ్చిన నిపుణుల సూచనల ద్వారా కాన్సర్ ను జయించవచ్చు అని వారు తెలిపి, ప్రజల సందేహాలు నివృత్తి చేశారు.తాండూరు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డా.జయప్రసాద్ మాట్లాడుతూ నొప్పి లేని కణతుల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలి అని అవి కాన్సర్ కు కారణం కావచ్చు అని,ఆహారపు అలవాట్ల విషయంలో ప్రజలు జాగ్రత్త వహించాలి అని కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు ఆహారంలో కచ్చితంగా ఉండాలని,కాన్సర్ కు అధునాతన చికిత్స పద్ధతులు అందుబాటులో ఉన్నాయని వాటి ద్వారా కాన్సర్ నయం చేయవచ్చు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సాంబురు సోమశేఖర్ మాట్లాడుతూ వ్యాధుల పై యువజాగృతి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తాండూరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని ప్రజలు ఆరోగ్యం పై శ్రద్ద వహించాలి అని ఆయన అన్నారు.తాండూరు యువజాగృతి అధ్యక్షులు పర్యాద రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం భారదేశం ప్రపంచానికి కాన్సర్ రాజధానిగా మారిందని, సుమారు 14లక్షల మంది కాన్సర్ ద్వారా మరణిస్తున్నారని,అవగాహన కలిగి ఉండడం ద్వారా కాన్సర్ ను నివారించవచ్చు అని,భవిష్యత్తులో కూడా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తాండూరు సహకారంతో మరిన్ని అవగాహన సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజాగృతి సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి

**(కొడంగల్, మేజర్ న్యూస్)**



కొడంగల్ నియోజకవర్గంలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి కొడంగల్ పట్టణంలోని సన్ సిటీ కాలనీలో పార్టీ నాయకుడు అశ్వక్ ఆహ్వానం మేరకు నూతన స్వగ్రహనికి వెళ్లారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

# కీసర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్ల ధర్నా

## "పాత పద్ధతి ముద్దు - కొత్త విధానం వద్దు" అంటూ నినాదాలు

**కీసర,మేజర్ న్యూస్(ఏప్రిల్,16):**



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త స్లాట్ బుకింగ్ విధానానికి వ్యతిరేకంగా మేడ్చల్ జిల్లా కీసర మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్లు బుధవారం ధర్నా చేపట్టారు. "పాత పద్ధతి ముద్దు - కొత్త విధానం వద్దు" అంటూ నినాదాలు చేస్తూ, ప్రభుత్వాన్ని కొత్త విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 30,000కి పైగా డాక్యుమెంట్ రైటర్లు 30 ఏళ్లుగా పనిచేస్తున్నారని, వారిని గుర్తించి లైసెన్స్ సిస్టం ద్వారా అధికారికంగా అనుమతులు ఇవ్వాలని వారు కోరుతున్నారు. లేకపోతే గత ప్రభుత్వంలో చేసినట్టే మహాధర్నాకు దిగతామని హెచ్చరించారు. వారు తమ డిమాండ్లను సబ్ రిజిస్ట్రార్‌కు వినతిపత్రంగా సమర్పించారు.

# బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుడి పరామర్శ

## ఆర్థిక సహాయం అందజేత



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్,16):**

శామీర్‌పేట మండలం మజీద్‌పూర్ గ్రామానికి చెందిన కానిశెట్టి సుందర్ రావు సతీమణి కనిశెట్టి శోభ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్ బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా తుంకి రమేష్ మాట్లాడుతూ..."బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా తోడుగా ఉంటాం. గ్రామంలో ఎవరికైనా ఆపద వచ్చినప్పుడు వెంటనే స్పందించి సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటాం," అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వై. మల్లేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోడూరి నర్మద, తుంకి స్వామి, యూత్ కాంగ్రెస్ నాయకుడు కుడుముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ

## -జిల్లా వైద్యాధికారి డాక్టర్ వై. వెంకటరమణ

**వికారాబాద్ మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 16):**



పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేసినట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ వై వెంకటరమణ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్కూల్ ఐ స్క్రీనింగ్ లో భాగంగా బడి పిల్లలకు ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం లో వికారాబాద్ జిల్లాలో 69,201 బడి పిల్లలకు కంటి పరీక్షలు చేయడం జరిగిందన్నారు. వారిలో బాలురు 32084,బాలికలు 37117, . వారిలో 55 మంది పిల్లలకు శాస్త్ర చికిత్స నిమిత్తమై హైదరాబాద్ హాస్పిటల్ కు పంపించినట్టు తెలిపారు. వారిలో 3088 కంటి అద్దాలను అందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు వారి కంటిని సంరక్షించుకోవాలని ప్రతి సంవత్సరము కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన ఆహారాన్ని, స్వచ్ఛమైన నీటిని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ జీవరాజ్, డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ ప్రవీణ్, డిప్యూటీ డెమో స్వామినాథ్ మరియు ఆర్ బి ఎస్ కే బృందము ఆర్వాల్గొన్నారు.




# గురుకుల పాఠశాలకు ఎంపికైన నవీన ఆదర్శ విద్యార్థులు

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16):**



గురుకుల ఫలితాల్లో స్థానిక నవీన ఆదర్శ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలకు చెందిన 4వ తరగతి విద్యార్థులు దివ్యశ్రీ, సాయి అనుదీప్, గౌతమ్, తరుణ్, వరలక్ష్మి 5వ తరగతిలో సీట్లు సాధించారు. అదే విధంగా ఆరో తరగతిలో ప్రవేశానికి శ్రీవల్లి, వైష్ణవి, వర్షిత్, సందీప్ గౌడ్, వరుణ్, మనోజ్, శ్రావణ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల వ్యవస్థాపకులు డి. లక్ష్మివెంకటయ్య, ప్రిన్సిపల్ డివి.నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు శకుంతల, నాగేంద్రమ్మ, మేరాజ్, సన, ప్రభాకర్, సునీత, నాజియా, అరుణ జ్యోతి, సంగీత, అతిక్, అరుణ విద్యార్థులను అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం దాసర్లపల్లి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందూరి యుగంధర్ గౌడ్ ఇందిరమ్మ కమిటీ మెంబర్లు మీగడి శారద శేఖర్, నల్లి యాదయ్య టి బాలరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్ మాజీ జడ్పిటిసిలు బొక్క జంగారెడ్డి,ఏనుగు జంగారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు కలిసి రావాలని 11 సంవత్సరాల బిజెపి ప్రభుత్వం హయాంలో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని అవహేళన చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన భారతదేశంలో చైతన్యవంతం చేశారని గుర్తుచేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ విలువలను కాలగర్భంలో కలిపి వేసే ప్రయత్నం చేస్తుందని జనవరి నెలలో పార్లమెంట్లో కేంద్ర మంత్రి అమిషా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలకు అభ్యంతరం వ్యక్తం చేశారు. రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ రాజ్యాంగం కాపాడే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని తెలిపారు. గ్రామంలో ర్యాలీగా వెళ్లి ప్రజలను చైతన్యం చేశారు. కార్యక్రమంలో సరికొండ పాండు, రాణా ప్రతాప్ రెడ్డి, కత్తుల వెంకటేష్, వెంకటేష్ గౌడ్, బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అండే కార్ సురేందర్, పుష్ప దర్శన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సులేమాన్, సయ్యద్ అజీజ్, పాండురంగారెడ్డి, శేఖర్ గౌడ్, సంజీవరెడ్డి, దాసర్లపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు లింగమయ్య, పడకంటి శ్రీరాములు, ఉప్పల మహేష్, సయ్యద్ ఖాదర్, కొండం శేఖర్, కొండం కృష్ణ, శ్రీ గజ రమేష్ , తాండ్ర నరసింహ, శేఖర్, షేక్ అలీ, నరేష్ గ్రామస్తులు సంఖ్యలో పాల్గొన్నారు.

# బార్ అసోషియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



పరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16): షాద్‌నగర్ బార్ అసోషియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కమిటీ బుదవారం ప్రమాణ స్వీకారం చేశారు. పట్టణంలోని బార్ అసోషియేషన్ హాల్‌లో న్యాయవాది రాజశేఖర్ రాజు ఆద్వర్యంలో నూతన కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోషియేషన్ నూతన అద్యక్షుడిగా నర్వ వేణుగోపాల్ రావ్, ఉపాద్యక్షుడిగా చీపిరి చంద్రశేఖర్ యాదవ్, జనరల్ సెక్రటరీగా గుండుబావి శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా అంతారం నర్సింలు, లైబ్రేరియన్ సెక్రటరీగా బొమ్మగాల రమేశ్, కోశాధికారి ఎల్ లింగంగౌడ్, మహిళా స్రెకటరీ జయమ్మ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ రహీముద్దీన్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పబ్బె శ్రీశైలం, రేవ ల్లి విజయ్‌కుమార్ గౌడ్, విజయభాస్కర్, భేరి శ్రీనివాస్, పాతావత్ రూప్‌సింగ్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం బార్ అసోషియేషన్ నూతన అద్యక్షుడు వేణుగోపాల్ రావ్ మాట్లాడుతూ బార్ అసోషియేషన్‌కు సీనియర్ న్యాయవాదుల సహాయ సహకారాలు ఉండాలన్నారు. గతంలో ఉన్న కమిటీ మంచిగా పనిచేశారని, వారి కంటే ఉన్నతంగా సేవ చేసేందుకు కృషిచేస్తామన్నారు. సీనియర్, జూనియర్ న్యాయవాదులకు నిరంతరం అండగా ఉంటూ సేవలు అందిస్తామన్నారు. బార్ అసోషియేషన్‌లో ఎవరికి ఎలాంటి సమస్య ఉన్నా కమిటీ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

# తాగునీటి సమస్యలపై అధికారులతో సమావేశమైన అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16): తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. బుధవారం కార్పోరేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ అధికారులతో చర్చించారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్, శంషాబాద్, మణికొండ, నార్సింగి, తుక్కుగూడ, జల్‌పల్లి, ఆదిబట్ల, బడంగ్‌పేట్, మీర్‌పేట్, పెద్ద అంబర్‌పేట్, తుర్కయంజాల్ మున్సిపాలిటీల కమిషనర్లు, జలమండలి అధికారులతో తాగునీటి సమస్యలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవి కాలంలో తాగునీటి సమస్యలను అధిగమించడానికి వార్డు వారీగా కార్యాచరణ చేసుకోవాలని, అవసరమైన ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితుల్లో ట్యాంకర్ల ద్వారా నీళ్లు సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నిధుల విషయంలో కానీ ఇతర సమస్యలు ఉన్నావెంటనే తెలియజేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు, జలమండలి అధికారుల సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కమిషనర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెంచర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 16): వాగును పూడ్చి ప్లాట్లు చేసిన వెంచర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు తాసిల్దార్ కే. గోపాల్ కు ఫిర్యాదు చేశారు. గత 40 సంవత్సరాలుగా మండలంలోని జైత్వారం, కొత్తగూడ గ్రామాల నుండి ఉన్న పిల్లి వాగు ద్వారా వర్షపు నీరు ఇబ్రహీంపట్నం చెరువులోకి వెళుతుందని వెంచర్ యజమాని సహజంగా ఉన్న వాగును ప్లాట్లుగా మార్చి అమ్ముతున్నారని ప్లాట్లుకొన్న యజమానులు మోసపోతారని పేర్కొన్నారు. దీనితోపాటు రైతు వేదికకు 38 గంటలు కేటాయించడం జరిగిందని అక్కడ కొంత భూమిని ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకున్నారని దీనిని కాపాడాలని వారు కోరారు. తాసిల్దార్ ను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొక్క సంజీవరెడ్డి, శేఖర్ గౌడ్, ఖదీర్ తదితరులు ఉన్నారు.

# మే 20వ తేదీన దేశవ్యాప్త కార్మిక సమ్మె



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16) : జాతీయ రాష్ట్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్ల పిలుపుమేరకు మే 20వ తేదీన దేశవ్యాప్తంగా కార్మిక సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శంషాబాద్ మండల కేంద్రంలో ఎలైట్ హొటల్ లో ఏఐటియుసి, సిఐటియు కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ముఖ్య నాయకత్వ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కే.రామస్వామి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తున్నది కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా వంద సంవత్సరాల లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చింది వీటికి వ్యతిరేకంగా ఈ నాలుగు కోడ్ లను రద్దు చేయాలని జాతీయ కార్మిక సంఘాలు కలిసి పెద్ద ఎత్తున మే 20న సమ్మె చేస్తున్నారని అన్నారు. ఈ సమ్మె విజయవంతం చేయాలని ఏప్రిల్ 26న కాటేదాన్ లో కార్మిక సంఘాల జిల్లా సదస్సు ఏర్పాటు చేయడం జరగనుంది ఈ సదస్సులో జాతీయ కార్మిక సంఘాల ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, హెచ్ ఎం ఎస్, సీఐటీయూ, ఐఎన్టీయూసీ, బీఆర్‌టీయు, ఏఐయుటీయుసీ సంఘాల జిల్లా నాయకత్వంతో పాటు అన్ని రంగాల కార్మిక నాయకులు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి దత్తు నాయక్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కన్య గారి నరసింహారెడ్డి, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి నర్రగిరి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు రుద్ర కుమార్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎం రామ్మోహన్, సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్, సిఐటియు మండల నాయకుడు జె సామిల్, తదితరులు పాల్గొన్నారు.

# మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16): తరచుగా ఇంట్లో గొడవల కారణంగా తనకు చెప్పకుండా భార్య ఇళ్లు వదిలి పోయి మళ్లీ కొంతకాలానికి తిరిగి వచ్చేది. ఈ నేపథ్యంలో భర్త మద్యానికి బానిసై మనస్థాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన కేశంపేట మండల పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కేశంపేట మండలం దత్తాయపల్లి గ్రామానికి చెందిన అయ్యవారి వేణు (32) ఇప్పలపల్లి గ్రామానికి చెందిన లతను ప్రేమించి 8 ఏళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు సంతానం. కొంతకాలం సంతోషంగా జీవనం సాగించిన దంపతుల మద్య కుటుంబ విషయాలలో తరచుగా గొడవలు జరిగేవి. అలా గొడవలు జరిగిన ప్రతి సారీ లత తన భర్తకు చెప్పకుండా ఇంట్లో నుండి వెళ్లిపోయి కొంతకాలానికి తిరిగి ఇంటికి వచ్చేది. ఈ కోవలోనే మద్యానికి బానిసైన వేణు మనస్థాపం చెంది మంగళవారం రాత్రి పురుగుల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వేణును పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించాలని సూచించారు. వైద్యుల సూచనల మేరకు వేణును ఉస్మానియాకు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. మృతుడి తండ్రి నర్సింహ్మాచారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు కేశంపేట సిఐ నరహరి తెలిపారు.

# గిన్నిస్ రికార్డ్ సాధించిన డానియల్




హైదరాబాద్,మేజర్ న్యూస్ : రాజధానికి చెందిన డానియల్ ఆండ్రూ జగడం గిన్నీస్ వరల్డ్ రికార్డులో సత్తా చాటాడు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లో భాగంగా మిస్టర్ అగస్టీన్ దండింగి వేణుగోపాల్, హాలెల్ సంగీత పాఠశాల ఆద్వర్యంలో 1046 మంది విద్యార్థులు ఒక గంట సమయంలో కీబోర్డు ఉపయోగించి వినూత్న సంగీతాలను వాయించారు. అంతేకాకుండా సదరు కీబోర్డు వాయిద్య వీడియోను ఇన్ స్టాగ్రామ్ లోకి ఎక్కించడంతో దానికి అత్యధిక వీక్షణలు లభించాయి. దీనిని గిన్నిస్ వరల్డ్ రికార్డుగా సదరు సంస్థ గుర్తించి విద్యార్థుల శ్రమకు గుర్తింపుగా పురస్కారాలను అందించింది. వీరిలో ఒకరైన డానియల్ ఆండ్రూ జగడం సైతం గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ పురస్కారం అందుకున్నారు. పిన్న వయసులోనే కిబోర్డ్ వాయించడంలో రికార్డు సృష్టించిన డానియల్ ఆండ్రూను అధ్యాపకులు, తల్లిదండ్రులు విజయ్, రుబీనా సహ పలువురు అభినందించారు.

# పాత బడులు కూల్చి వేయుండి

- ⇨ కొత్త భవనాలు మంజూరు చేయండి.
- ⇨ గదులు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
- ⇨ పట్టించుకోని అధికారులు పాలకులు




**పెద్దేముల్, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 16 ):** పెద్దేముల్ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో పాత బడులు శితిలావస్థకు చేరి ప్రమాద కరంగా మారాయి. వాటిని కూల్చి వేసి కొత్త భవనాలను మంజురు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరిపోను భవ నాలు లేక ఒకే భవనంలో నాలుగు నుండి ఐదు తరగతుల వరకు ఉపాద్యాయులు- విద్యా భోదనలు చేస్తున్నారు. ఈ విషయాన్ని పాలకులకు, అధికా రులకు పలు మార్లు పిర్యాదులు చేసిన లాభం లేదన్న ఆరోపనలు వస్తున్నాయి. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి కొత్త భవనాలు మంజురు చేయాలని పలు గ్రామాల విద్యార్థుల తల్లి తండ్రులు కోరుతున్నారు. పెద్దేముల్ మండలంలోని 37 గ్రామ పంచాయతీలల్లో 61 ప్రభుత్వ పాఠశాలలుఉన్నాయి. సుమారు 4వేలకు పైగ విద్యార్థులు విద్యా భోదనలు చేస్తున్నారు. కాని ఏ ప్రభుత్వం పాఠశాలల విద్యార్థులకు పూర్తి స్థాయిలో వసతులు కల్పించడం లేదు. టీచర్ లు ఉంటే గదులు ఉండవు ... గదులు ఉంటే టీచర్లు ఉండని పరిస్థితి మండలంలో ఉంది. ఈ విషయాన్ని గత పదేళ్ల నుండి పాలకులకు,




ఉన్నతాధి కారులకు పలు మార్లు విన్నవించిన లాభం లేదని అంటున్నారు. సిద్దన్న మడుగుతండా, దుగ్గాపూర్, ఆత్కూరండా, పెద్దేముల్ బిసి కోట్ల, దారుణివాగుతుండా, నర్సాపూర్, ఒంటి మామిడితండా, రచ్చకట్టతండా, ఓంటి మామిడి తండాలతో పాటు పలు పాఠశాలలు ఒకే గది, ఒకే ఉపాద్యాయుడితో కొనసాగుతున్నాయి. పెద్దేముల్ మండల మద నంత పూర్ తండాలో గతంలో నిర్మించిన పాఠశాల. భవనాలు శితిలావస్థకు చేరడంతో అక్కడి ఉపాద్యాయులు కమ్యునిటి హాల్లో విద్యనుకొన సాగిస్తున్నారు. ఆత్కూరుండా, ఓంలానాయక్తండాలో పాటు పలు గ్రామాలల్లో ఒకే గదిలో ఐదు తరగతులు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం మాత్రం కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా అన్ని ప్రభుత్వ పాఠశాలలకు మొరుగైన వసతులు కల్పిస్తున్నామని చెప్పడం తప్ప అమలులల్లో ఎక్కడ కనబడటం లేదని పలు గ్రామాల ప్రజలు అంటు న్నారు. ముఖ్యంగా పెద్దేముల్ మండలంలో గిరిజన తండాల్లో ఎక్కువ సమస్యలు ఉన్నాయని ఆయా గ్రామాల వాసులు అంటున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం పాత భవనాల స్థానంలో కొత్త భవనాలు మంజూరు చేయాలని పలు గ్రామాల ప్రజలు ప్రభుత్వానికి కోరుతున్నారు. పాఠశాల గదుల విషయం, ఇతర విషయాలపై సమస్యలు తెలియచేయాలన్న మండల ఎంఈఓ ఒక్క సారి కూడ గ్రామాలకురావడం లేదని, వచ్చిన ఎటు వస్తాడో... ఎటు పోతాడో తెలియడం లేదని పలు గ్రామాల ప్రజలు మండి పడుతున్నారు. ఇప్పటికైన పర్మినెంట్ ఎంఈఓను ప్రభుత్వం నియమించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



---

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు...




- ◆ పరిగి నియోజకవర్గ సమస్యలను ప్రభుత్వము దృష్టికి తీసుకువెళ్తాం..
- ◆ దశలవారీగా సమస్యల పరిష్కారం....
- ◆ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్....

**పరిగి. మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16).** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మఇండ్ల ను పూర్తి పారదర్శకంగా లబ్ధిదారులకు కేటాయిస్తామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం ఆయన పరిగి శాసన సభ్యులు రాంమోహన్ రెడ్డితో కలిసి పరిగి నియోజకవర్గం సుల్తాన్ పూర్ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అంతేకాక పరిగి మండల తహసీల్దారు కార్యాలయం లో ప్రజల నుండి పలు విజ్ఞాపనలను స్వీకరించారు. పరిగి నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని సమస్యలన్నింటిని ప్రభుత్వానికి నివేదిస్తామని వారు తెలిపారు. ముఖ్యంగా పరిగి నియోజకవర్గ సమస్యలను తశలవారీగా పరిష్కరి ంచేందుకు శాసన సభ్యులు రామ మోహన్ రెడ్డి సహకారంతో చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్ మోహన్ రెడ్డి, మరియు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కలిసి తహసిల్దారు కార్యాలయ ఆవరణలో ఉన్న 100 సంవత్సరాల పైబడిన పురాతన భవనాలను పరిశీలించారు. వీటి స్థానంలో నూతన భవనాల నిర్మాణానికి లేదా ప్రభుత్వ ఆస్తుల సక్రమ వినియోగానికి చర్యలు తీసుకున్నందుకు పూర్తి వివరాలతో సర్వే నంబర్ మ్యాపులతో కూడిన వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా బి సి వసతి గృహాన్ని పరిశీలించి, బియ్యము నాణ్యత ను పరిశీలించారు .మెనూ ప్రాకారమ భోజనం పెట్టాలని సంబంధిత అధికా రులకు ఆదేశించారు. అనంతరము ఎం పి డి ఓ కార్యాలయ ఆవరణలో ఉన్న మహిళా శక్తి క్యాంటీన్ ను , మరియు నిర్మాణం లో ఇందిరమ్మ మోడల్ హౌస్ ను సందర్శించారు. బెష్ మెంట్ నిర్మాణానికై ఒక లక్ష రూపాయల చెక్కును ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గం మాల లక్ష్మిఅందజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్టింగ్ చైర్మెన్ పరుశు రామ్ రెడ్డి, తహసిల్దార్ ఆనందరావు , మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య,సంబంధిత అధికా రులు , ప్రజా ప్రతినిధులు ఉన్నారు



# బీజేఎంసీలో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం




గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. బుధవారం కార్పోరేషన్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమిషనర్ శరత్‌చంద్ర అభివృద్ధి, సమస్యల పరిష్కారంపై దిశా నిర్దేశం చేశారు. ప్రధానంగా తాగునీటి వనరులు, వార్డు వారిగా కార్యాచరణ ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు రీ వెరిఫికేషన్, రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన, ఎల్ఆర్ఎస్ సర్వే, అడ్వర్‌టైస్ మెంట్ పన్నుల వసూలు, పర్మినెంట్ మైగ్రేషన్ పెన్షన్స్ వెరిఫికేషన్, మహిళ సంఘాల ద్వారా స్కూల్ యూనిఫాం తయారీ, నూతన సంఘాల ఏర్పాటు, వివిధ వార్డులలో పారిశుద్ధ్య పనులు నిర్వాహణ, ట్రేడ్ లైసెన్స్‌ల జారీ, స్వచ్ఛ సర్వేక్షన్ -2025 సిటిజన్ ఫీడ్ బ్యాక్, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్, ఆన్- అస్సెస్డ్, అండర్ అస్సెస్డ్ పన్ను విధింపు, ఇంజనీరింగ్ విభాగంలో వివిధ వార్డులలో అభివృద్ధి పనుల పురోగతి, నూతన పనులు చేపట్టుట, వన మహోత్సవంలో టార్గెట్స్ ప్రకారం మొక్కలు పెంచుట, నాటిన మొక్కల సంరక్షణ, నర్సరీ నిర్వాహణ, ఆర్థిక సంవత్సరం 2025-26 లో టార్గెట్స్, వివిధ వార్డులలో వీధి దీపాల నిర్వాహణ, నూతన లైట్లు ఏర్పాటు, మరమ్మతులు, భవన నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్లు విడుదల, అక్రమ నిర్మాణాలపై చర్యలు, కోర్టు కేసులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చర్చించిన ప్రతి అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకొని పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఈ.మంజులత, డిప్యూటీ ఈఈ జీ.యాదయ్య, వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, డీఈఓలు, ఆర్పీలు, శానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో మీడియా పాత్ర గొప్పది : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16): సమాజ అభివృద్ధిలో మీడియా పాత్ర ఎంతో గొప్పదని, ఎన్ని అవాంతరాలు ఎదురైనా వాస్తవాలే మీడియాలో ప్రతిబింబించాలని షబ్నూద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. బుదవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవలే సుప్రింకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వి రమణ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ జర్నలిస్టు అవార్డులు అందుకున్న ఎండి ఖాజాపాషా (కెపి), సత్యనారాయణను ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు తలెత్తినా సమాజానికి వాస్తవాలు తెలియజేయడంలో మీడియా ముందుండాలని, గతంలో మీడియా ప్రతినిధులు ఎదుర్కున్న పరిస్థితులను ఆయన గుర్తు చేశారు. వాస్తవాలు రాస్తే జీర్ణించుకోలేక కొందరు ఇంకా జర్నలిస్టులపై కేసులు పెడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. అలాంటి పరిస్తితులను అదిగమించి కథనాలు రాస్తూ ఉత్తమ జర్నలిస్టులుగా అవార్డులు పొందడం సంతోషకరమైన విషయం అన్నారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ ఖాజాపాషా (కెపి), ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై జర్నలిస్ట్ దిర్శనం వంకర్ రూపొందించిన పాటలను ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, మాజీ మున్సిపల్ చైర్మెన్ విశ్వం, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, నాయకులు రఘు నాయక్, బాల్‌రాజ్ గౌడ్, ఇబ్రాహిం, మాజీ ఎంపిటిసి బార్గవ్ కుమార్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి అందె మోహన్, జాంగారి రవిఇ, ఉస్మాన్, తుపాకుల శేఖర్, రాయికల్ శ్రీనివాస్, అనిల్ కుమార్, ముబారక్ ఖాన్, చిన్నా, సయ్యద్ ఖధీర్ తదితరులు పాల్గొన్నారు.

# అపోహలు వీడండి - కొనో కార్పస్ మొక్కలను సంరక్షించండి

## - కల్వకుర్తి నియోజకవర్గ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఇంచార్జ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి




కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16):మానవాళి మనుగడకు మూలాధారమైన మొక్కలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మి నర్సింహ్మారెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హాయాంలో తెలంగాణకు హరితహారం, పల్లె ప్రగతి లాంటి అద్భుతమైన కార్యక్రమాలలో భాగంగా నాటిన కోనో కార్పస్ మొక్కలపై లేనిపోని అపోహలు సృష్టించి వాటిని తొలగించడం దారుణమని అన్నారు. ఈ మేరకు కడ్తాల్ మండల కేంద్రంలోని శ్రీశైలం-హైద్రాబాద్ జాతీయ రహదారి మధ్యలో ఏపుగా పెంచిన కోనోకార్పస్ మొక్కలను ఇటీవల సంబంధితశాఖ అధికారులు ధ్వంసం చేయడం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా లక్ష్మినర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ఏ విధమైన శాస్త్రీయ ఆధారాలు లేకుండా ఏపుగా పెరిగిన కోనో కార్పస్ మొక్కలను నరికి వేయడం చాలా బాధాకరమైన విషయమని వాపోయారు. కోనో కార్పస్ మొక్కలపై కొన్ని సంవత్సరాలుగా వృక్ష శాస్త్రవేత్తలు ఏ.ఆర్.రెడ్డి, మోహన్ రావు, బి.యన్.రెడ్డి, లక్ష్మణ రెడ్డి పరిశోధనలు చేసి ఈ మొక్కల వలన మానవ మనుగడకు ఎలాంటి ప్రమాదం లేదని స్పష్టం చేసినట్లు తెలిపారు. కోనో కార్పస్ మొక్కలు మిగతా మొక్కల కంటే ఎక్కువగా కార్బన్ డయాక్సైడ్ ను తీసుకొని మానవ మనుగడకు ఆధారమైన ఆక్సిజన్‌ను ఎక్కువ మోతాదులో అందిస్తుందని వివరించారు. భూగర్భ జలాలను అధికంగా తీసుకుంటుందని, అదేవిధంగా ఆక్సిజన్ ను తీసుకొని కార్బన్ దయాక్సైడ్ ను విడుదల చేస్తుందనే కృత్రిమ అపోహలను ఎవరు నమ్మొద్దని సూచించారు. తెలుగు రాష్ట్రాలలో ఈ అపోహలను నమ్మి ఇప్పటికే చాలా మొక్కలు నరికారని, ఇకపై ఇలాంటి చర్యలకు స్వస్తి పలకాలని లక్ష్మినర్సింహ్మారెడ్డి కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో వన ప్రేమికులతో కలిసి రోడ్డు విభాగ్యినిపై నరకబడిన కోనో కార్పస్ మొక్కల వద్ద ప్లకార్డులు ప్రదర్శించి అవగాహన కల్పించారు. మొక్కలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పచ్చదనం భవిష్యత్తు తరాలకు మనమందించే వరమని లక్ష్మినర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వన ప్రేమికులు సిద్దిగారి దాసు, మూడ రవి, గూడెపు మహేష్, గురిగళ్ళ కృష్ణ, విక్రం, రాము గౌడ్ , శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# పైప్ పగిలి వృధాగా పోతున్న త్రాగునీరు

## - పట్టించుకోని మున్సిపల్ అధికారులు



కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16): కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ 3వ వార్డులో గత కొన్నిరోజులుగా పైప్‌లైన్ పగిలి త్రాగునీరు వృధాగా పారుతున్నా సంబంధిత మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసలే ఎండా కాలం, మిషన్ భగీరథ తాగునీరు అటుంచి ప్రజల అవసరాలకు అనుగుణంగా మున్సిపాలిటి ఆధ్వర్యంలో సరఫరా చేసే నీరు రోజుల తరబడి వృధాగా పోతున్నా అధికారులకు పట్టకపోవడంపై కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నీటి సరఫరా విషయంలో అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినప్పటికి కొత్తూర్ మున్సిపల్ అధికారులు మాత్రం ఆ ఆదేశాలు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తొన్నది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పైప్‌లైన్ లీకేజీ సమస్యను పరిష్కరించి నీటి కష్టాలను తీర్చాలని కాలనీ ప్రజలు కొడుతున్నారు.

# తల్లిపాలే బిడ్డకు అమృతం వంటివి

## - నందిగామ ఎంపిడిఓ సుమతి, మెడికల్ ఆఫీసర్ స్రవంతి



నందిగామ, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16): తల్లిపాలే బిడ్డకు అమృతం వంటివని, తల్లిపాల విశిష్టతన/ గర్భిణీలు, బాలింత లంతా గుర్తించాలని నందిగామ ఎంపిడిఓ సుమతి, మెడికల్ ఆఫీసర్ స్రవంతిలు సూచించారు. పుట్టిన శిశువుకు 6 నెలల వరకు తల్లిపాలు పట్టాలని, గర్భిణీలు, బాలింతలంతా చిరుధాన్యాలు, పోశకవిలువలు కలిగిన ఆహారాన్ని తీసుకొని బిడ్డతో పాటు తాము ఆరోగ్యంగా ఉండాలని వారు పేర్కొన్నారు. నందిగామ గ్రామపంచాయతి పరిధిలోని 1, 2, 3 అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు మండల పరిధిలోని పిట్టలగూడ, చంద్రాయన్‌గూడ, బి.కె తాండలలో బుధవారం ఐసిడిఎస్ షాద్‌నగర్ సిడిపిఓ షబానా ఆధ్వర్యంలో పోషణా పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ సుమతి, మెడికల్ ఆఫీసర్ స్రవంతిలు హాజరై తల్లులు, గర్భిణీలు, బాలింతలకు పోశకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 6 నెలల శిశువు నుండి 3యేండ్ల చిన్నారులకు బాలామృతం ప్రాముఖ్యత, తల్లులకు చిరుధాన్యాలు, పోశక విలువలు కలిగిన కూరగాయలు, పాలు, ఆహారధాన్యాల పై వారు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా 5యేండ్లు నిండిన చిన్నారులకు 1వ తరగతికి పంపేందుకు గ్యాడ్యూయేషన్ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన టీచర్లు, ఆయాలతో పాటు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆయా గ్రామాల తల్లులు, బాలింతలు, గర్భిణీలు , పంచాయతి కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 16): ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని మండలంలోని వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపిడిఓ సరితకు వినతి పత్రం అందజేశారు. బుధవారం ఎంపిడివో కార్యాలయంలో వారు వినతిపత్రం అందజేస్తూ 3 నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో పే స్కేల్, ఉద్యోగ భద్రత హెల్త్ కార్డులు, ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పాపగళ్ల యాదయ్య,ఉపాధ్యక్షులు పెంటయ్య, రవి,శేఖర్, రాజేందర్, ఎం.రాములు, పి.గణేష్, ఎన్. యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు బాలింతలు విటమిన్లు లభించే ఆహార పదార్థాలను తీసుకోవాలి

## పుట్టబోయే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు

## పెద్దేముల్ మండల సూపర్ వైజర్ సునిత

**పెద్దేముల్, మేజర్ న్యూస్(ఏప్రిల్ 16):** గర్భిణీలు, బాలింతలు విటమిన్లు సంమృద్ధిగా లభించే ఆహారాలను తీసుకోవాలని పెద్దేముల్ మండల అంగన్వాడీ సుప్రవైజర్ సునిత అన్నారు. బుదవారం పెద్దేముల్ మండల మంబాపూర్ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్లకు పోషక పక్వాడా కార్యక్రమంలో భాగంగా పోషక ఆహారం-
పరి శుభ్రతపై మండల సుప్రవైజర్ సునిత అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గర్భిణీలు - బాలింతలు ఎక్కువగా ఆకు కూరలు, కురగాయలు, విటమిన్లు కలిగిన ఆహారపదార్థాలను తీసుకోవాలని సూచించారు. దీంతో పుట్టబోయో బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పేర్కోన్నారు. పిల్లలు పుట్టిన రెండు సంవత్సరాల వరకు తీసుకోవలసిన జాగ్రతలపై వివరించారు. చిన్న వయస్సులోనే బిడ్డ మెదడు ఎదుగుదల చాల వేగంగా ఉంటుంనందున బిడ్డలపై ప్రత్యేక దృష్టి పెట్టవలసి ఉందన్నారు. 14 నుండి 18 ఏళ్ల లోపు కిషోర బాలలకు, గర్భిణీలు, బాలంతలకు మంచి ఆహర పోషనాలు ఉండే భోజనం అందచేయాలన్నారు. విటమిన్, ఐరన్, ప్రోటీన్లగురించి వివరించారు. బాలింతలు తీసుకోవలనిస ఆహర విషయమై తెలియచేశారు. ముఖ్యంగా చిరుదాన్యాలు, ఆకుకూరలు, పాలు, పండ్లు, గుడ్లు ఇవ్వాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంకు వచ్చిన బాలింతలకు,గర్భిణీలకు చిరు దాన్యాల పిండి వంటలు వండించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య హెల్త్ సుప్రవైజర్ పుష్పలత, ఏఎన్ఎం కవిత, పెద్దేముల్ అంగన్వాడీ టీచర్లు లీలావతి, భారతి, నర్మద, సువర్ణ, జయమ్మ, లక్ష్మి, రేష్మ, సౌజియ, పద్మ, పార్వతి, జ్యోతి, ఉషమ్మ, అనూష, లక్ష్మి, రోజా, పూలమ్మ తో పాటు పలు గ్రామాల అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఉగాదినంది పుష్కరాల అవార్డును అందుకున్న కరణం పురుషోత్తం రావు

**తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16):**

-తాండూరుకు దక్కిన అరుదైన గౌరవం.
-రాజకీయ,సామాజిక విశిష్ట సేవలను అందించిన కరణం
-కరణంను అభినందించిన పలువురు ప్రజాప్రతినిధులు,ఇతరులు.
-కరణం కు విషెస్ తెలిపిన ఆయన అనుచర ఘనం



వికారాబాద్ జిల్లా తాండూరుకు చెందిన సీనియర్ రాజకీయ నేత మరియు సీనియర్ న్యాయవాది ఐన కరణం పురుషోత్తం రావు కు ఉగాది నంది పుష్కరాల అవార్డు లభించింది.ఉజ్జ్వల సాంస్కృతిక సేవ సంస్థ వారు నిర్వహించిన ఉగాది నంది అవార్డులల్లో భాగంగా మంగళవారం రాత్రి హైదరాబాద్ నగరంలోని జయ ఇంటర్నేషనల్ హొటల్ లో ఏర్పాటు చేసిన అవార్డుల కార్యక్రమంలో కరణం పురుషోత్తం రావు కు (కెపిఆర్)ఈ అవార్డు దక్కింది.సీనియర్ రాజకీయ నేతగా సామాజిక వేతగా గత 42 సంవత్సరాలుగా తాండూరు ప్రాంతం తోపాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఎన్నో సేవలు అందించడం తో వీరి విశిష్ట సేవలను గుర్తించి ఉజ్జ్వల సంస్థ వారు నంది అవార్డు తోపాటు ప్రశంస పత్రాన్ని పలువురు ప్రముఖుల మద్యాల బహుకరించారు.ఈ సందర్భంగా ఈ అవార్డు కార్యక్రమంలో పాల్గొన్న అవార్డు గ్రహీతులైన దైవజ్ఞ శర్మ,ఉజ్జ్వల అధ్యక్షురాలు ఎం.లక్ష్మి,డాక్టర్ వీరభోగ వసంత రాయ ప్రజాపతి,ఎస్.ఆర్ పార్థసారథి రెడ్డి,ప్రముఖ పారిశ్రామిక వేత్త ఐన బాలరాజు ముదిరాజ్,బ్యాంక్ డైరెక్టర్ శ్రీలత, తదితరులు మాట్లాడుతూ పురుషోత్తం రావు సేవలను కొనియాడారు.మున్ముందు కూడా కరణం పురుషోత్తం రావు రాజకీయ,సామాజిక వేతగా మరెన్నో సేవలు అందించాలని పేర్కొన్నారు.నంది అవార్డు గ్రహీత కరణం పురుషోత్తం రావు మాట్లాడుతూ రాజకీయ,సామాజిక సేవలను గుర్తించి నంది అవార్డు ఇవ్వడం ఎంతో మంచి పరిణామం అని మున్ముందు కూడా మరిన్ని సేవలు చేయడానికి ముందు ఉంటానని,అందరి అభిమానం తో ముందుకు సాగుతామని కరణం వెల్లడించారు.ఈ సందర్భంగా పలువురు రాజకీయ నేతలు,వ్యాపారవేత్తలు,ప్రజాసంఘాలు,వివిద స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు,తదితరులు కరణం పురుషోత్తం రావు ను అభినందించారు.

# హొటళ్లలో పట్టుబడ్డ కల్తీ ఆహారం

## - వివిధ హొటల్స్ పై రూ. 19,000 జరిమానా విధించిన వికారాబాద్ మున్సిపల్ అధికారులు

**వికారాబాద్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16):** వికారాబాద్ పట్టణంలోని పలు హొటల్స్, బేకరీలలోని తిను బండరాలను మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆహారం కల్తీ జరిగితే సహించేది లేదని,కల్తీ ఆహారం అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వికారాబాద్ పట్టణంలోని మెట్రో బేక్ %ఌ% జ్యూస్ రూ.10,000,జీవన్ హొటల్ రూ.1000, లక్ష్మి నరసింహ ఫుడ్ కోర్ట్ రూ.1000, %ఎ% ఫుడ్ జంక్షన్ 5000, రాయల్ టిఫిన్ సెంటర్ 1000/-, బ్రోంటో కాఫీ 1000-,జరిమానా మొత్తం రూ.19,000 విధించడం జరిగిందని అన్నారు. మంచి ఆయిల్ వాడి వంటలు వండాలని, ప్రమాదకరమైన ఫుడ్ కలర్స్ వాడొద్దని ఐఎస్ఐ ముద్ర ఉన్న వాటర్ బాటిల్స్ మాత్రమే హొటల్స్ లో అమ్మాలని సూచించడం జరిగిందన్నారు. ఎవ్వరు కూడా ప్లాస్టిక్ కవర్లు వినియోగించరాదని,అమ్మవద్దని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్, ఏసుదాసు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, జవాన్లు శంకర్,వినోద్ కుమార్,చిన్నయ్య,రాజు,ఆశయ్య, మహేందర్ తదితరులు ఉన్నారు.



# డీసీసీబీ బ్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

## త్వరలో తాండూరుకు మరో మూడు డీసీసీబీ బ్యాంకులు ప్రారంభిస్తాం ఎమ్మెల్యే

## ముఖ్య అతిథిగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు

## డీసీసీబీ చైర్మన్ కొత్త కురువ సత్యయ్య

## బ్యాంకుల ద్వారా రైతుల అభివృద్ధికి ప్రాధాన్యం

**యాలాల మేజర్ న్యూస్:(ఏప్రిల్ 16)** మండలం పరిధిలోని ఈ సందర్భంగా లక్ష్మీనారాయణకు చౌరస్తాలో నూతనంగా డీసీసీబీ బ్యాంక్ ప్రారంభించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి... రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ..గతంలో డీసీసీబీ బ్యాంకులు పట్టణాలకే పరిమితం అయ్యేవి నేను తాండూరు ఎమ్మెల్యే గెలిచిన తర్వాత మారుమూల గ్రామాల రైతులకు లబ్ధిచేకూర్చాలని నాబార్డ్ వారిని సంప్రదించి, లక్ష్మీనారాయణపూర్ కు బ్యాంకు తీసుకురావడం జరిగింది అన్నారు, తాండూరులో రైతుల డిమాండ్ మేరకు త్వరలో మండలానికి ఒకటి చొప్పున డీసీసీబీ బ్యాంకును ప్రారంభించే విధంగా కృషి చేస్తాం.బ్యాంకు సబ్సిడీ ద్వారా వ్యాపారాలు,వ్యవసాయ అభివృద్ధికి,రైతులకు ఎంతో మేలు జరుగుతుంది.రైతులు ప్రైవేటు బ్యాంకులను సంప్రదించకుండా, డీసీసీబీ బ్యాంకులను సద్వినియోగం చేసుకొవాలి.రైస్,దాల్ మిల్లులు నిర్మించుకునే వారికి సబ్సిడీ ఋణాలు అందిస్తాం.ఈ సందర్భంగా ఖాతాదారులకు పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే డీసీసీబీ చైర్మన్ సత్యయ్య,డీసీసీబీ డైరెక్టర్లు,యాలాల సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు,వైస్ నర్సిరెడ్డి,యాలాల బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప,మాజీ కోఆప్షన్ సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా, తాండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొగులప్ప,రాజు,జుంటుపల్లి విజయ్ కుమార్, ప్రజాప్రతినిధులు నాయకులు,అధికారులు బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,





# రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## కె. సురేంద్రమోహన్, సహకార సంఘాల కమిషనర్

## మేడ్చల్‌లో రాష్ట్రస్థాయి అవగాహన సదస్సు

## - 311 సంఘాలకు ఎఫ్పీఓ గుర్తింపు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఏప్రిల్,16):**

రైతు సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 10,000 రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్పీఓ లు) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని సహకార సంఘాల కమిషనర్ మరియు రిజిస్ట్రార్ కె. సురేంద్ర మోహన్ (ఐఏఎస్) పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్రస్థాయి అవగాహన సదస్సు నిర్వహించబడింది.ఈ సమావేశంలో 2023-24 సంవత్సరానికి గాను తెలంగాణలోని 32 జిల్లాల్లో 311 ప్రాథమిక వ్యవసాయ/రైతు సేవా సహకార సంఘాలను రైతు ఉత్పత్తిదారుల సంస్థలుగా గుర్తించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 9, రంగారెడ్డి జిల్లాలో 14, వికారాబాద్ జిల్లాలో 13 సంఘాలను ఎంపిక చేసినట్టు తెలిపారు.రైతు సేవా సంఘాలకు మార్గదర్శకత్వం అవసరం:ఈ సందర్భంగా కమిషనర్ సురేంద్రమోహన్(ఐఏఎస్) మాట్లాడుతూ %-% "రైతులకు స్థిరమైన ఆదాయ మార్గాలు, ఉత్పత్తులకు న్యాయమైన ధరలు లభించేలా పటిష్టంగా పనిచేయాల్సిన అవసరం ఉంది.ఎఫ్పీఓ లు దీనికి కీలక సాధనంగా నిలవాలి. మార్కెట్ లింకేజ్లు, శిక్షణలు, రుణ సౌకర్యాలు, పెట్టుబడుల సహాయం వంటి అంశాల్లో ప్రభుత్వ మద్దతు అండగా ఉంటుంది" అని స్పష్టం చేశారు.



**ప్రభుత్వ అధికారులు సమిష్టిగా హాజరు:**

ఈ అవగాహన సదస్సుకు అడిషనల్ రిజిస్ట్రార్ జి. శ్రీనివాసరావు, తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ ఎండీ కేవీఎన్ అన్నపూర్ణ, హార్టికల్చర్ మాజీ కమిషనర్ ఎల్. వెంకటరామిరెడ్డి, హార్టికల్చర్ అధికారి చక్రపాణి, సహజ వ్యవసాయ నిపుణుడు బి. ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కీలక విషయాలను వివరించారు.

**మూడు జిల్లాల నుండి విశేషం:**

మేడ్చల్ జిల్లా సహకార అధికారి టి. వెంకట్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధికారి సుధాకర్, వికారాబాద్ జిల్లా అధికారి కె. నాగార్జున నేతృత్వంలో 36 సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అలాగే తెలంగాణ కోపరేటివ్ యూనియన్ ప్రిన్సిపాల్ వెంకన్న, ఫ్యాకల్టీ సభ్యులు ధాత్రి దేవి, సంగీత, సురేఖ రాణి, అనిత కూడా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.

**నాబార్డ్,ఎన్సీడీసీ సహకారంతో అనేక అవకాశాలు:**

ఈ సందర్భంగా ఎన్సీడీసీ ,నాబార్డ్ వంటి కేంద్ర సంస్థల ద్వారా అందిస్తున్న సౌకర్యాలు, ఆర్థిక సహాయాలు, శిక్షణా కార్యక్రమాలపై కూడా సమగ్రంగా తెలియజేశారు. వ్యవసాయ రంగానికి కొత్త ఊపు తీసుకొచ్చేలా ఈ ఎఫ్పీవో లు ఉపయోగపడతాయని అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# మహిళల స్వయం ఉపాధికి

# ఉచిత కుట్టు మిషన్ లు

## -కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16):**

మహిళల స్వయం ఉపాధికి ప్రభుత్వం ఉచిత కుట్టు మిషన్ లు అందించడంతో వారి అభ్యున్నతికి పెద్ద పీట వేస్తుందని కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి అన్నారు. బుధవారం కొడంగల్, దుద్యాల మండలాలకు చెందిన కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 105 మంది షెడ్యూల్ కులాల మహిళలకు కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజేస్, తహసీల్దార్ బీ.విజయ్ కుమార్ తదితరులతో కలిసి స్థానిక కడా కార్యాలయం, దుద్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో కుట్టు మిషన్ లు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ప్రత్యేక పథకాల ద్వారా ముందుకెళ్తుందన్నారు. ప్రస్తుత సమాజంలో ఫ్యాషన్ డిజైనింగ్ రంగంలో స్వయం ఉపాధి మార్గాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఆ దిశగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు నూతన ఆలోచనలతో వృద్ధి సాధించాలన్నారు. గృహిణులుగా ఉన్న మహిళలకు ఇలాంటి శిక్షణతో ఆదాయాన్ని రెట్టింపు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు బీసీ, ఎస్టీ, మైనారిటీ కులాల వారికి కూడా నిర్వహించి వారు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లు రాజేశ్వర్ రెడ్డి, విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బల్ రామ్ నాయక్, ఎంపీడీవో ఉషశ్రీ, కాంగ్రెస్ నాయకులు ఎన్.ప్రశాంత్, శేఖర్, కృష్ణంరాజు, నయీమ్, ఆసిఫ్ ఖాన్, శంకర్ నాయక్, ఎస్ఎం.గౌసన్, రెడ్డి శ్రీనివాస్, సంతోష్, శ్రీనివాస్ రెడ్డి, హమీద్, అశ్వక్, నర్సిములు గౌడ్, మెరుగు వెంకటయ్య, వెంకట్ రాములు గౌడ్, నర్సిములు నాయుడు, దేశ్య నాయక్, మల్లికార్జున్, ఖాజ, ఎల్లప్ప, స్ఫూర్తి గ్రామీణ అభివృద్ధి సంస్థ సభ్యుడు వేణుగోపాల్ రెడ్డి, మాణిక్యం, సాయప్ప, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.



## జుంటుపల్లి అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్షం పక్వాడ కార్యక్రమం

### యాలాల సూపర్వైజర్ మీనాక్షి



**యాలాల మేజర్ న్యూస్:(ఏప్రిల్ 16)**

మండలం పరిధిలోని జుంటుపల్లి అంగన్వాడీ సెంటర్ లో1000 రోజుల పోషణ పక్షం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఉద్దేశించి సూపర్వైజర్ మీనాక్షి మాట్లాడుతూ..గర్భిణి స్త్రీలు బాలింత తల్లులకు పోషక ఆహార విలువలను,మహిళా సాధికారత యొక్క ముఖ్య ఉద్దేశాలను అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఈ రోజుల్లో మహిళలు అనేక రంగాల్లో ముందున్నప్పటికీ గాను ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటిని అధిగమించి ముందుకు వెళ్లే దిశగా ఉండాలని అన్నారు. బాల్యవివాహాలను అరికట్టాలని,సఖి అంగన్వాడి కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆరోగ్య పోషక విలువలు,గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తగు చర్యల గురించి సూచించారు.అన్న ప్రసానం,గర్భిణి స్త్రీలకు సీమంతం,అక్షరభ్యాసం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమం స్థానికంగా ఉన్నటివంటి అంగన్వాడీ సెంటర్ టీచర్స్ సంయుక్తంగా నిర్వహించడం జరిగింది.ఆరోగ్య పోషక పక్వాడ విలువలు,గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తగు చర్యల గురించి సూచించారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ టీచర్లు,జుంటుపల్లి విజయనిర్మల, మొగులమ్మ,అనంతమ్మ ఆయాలు స్థానిక మహిళలు,గర్భిణీలు బాలింత తల్లులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్భిణీలు బాలింతలు పౌష్టిక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలి

### కోటపల్లి అంగన్వాడి మూడవ సెంటర్లో పోషకన పక్షం కార్యక్రమం

### ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి

**కోటపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16)**

గర్భిణీలు బాలింతలు పౌష్టిక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి అన్నారు. ఏప్రిల్ 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహించే పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా బుధవారం కోటపల్లి అంగన్వాడి మూడవ కేంద్రంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వివిధ రకాల చిరుధాన్యాలను, పండ్లను, పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ధనలక్ష్మి మాట్లాడుతూ ... గర్భవతులు, బాలింతలు, చిన్నారులు పోషణ లోపం లేకుండా ఆహారం తీసుకోవాలని సూచించారు. వెయ్యి రోజుల ప్రాముఖ్యతను ఆమె వారికి వివరించారు. మహిళలు గర్భవతి అయినప్పటినుండి పిల్లలు రెండు సంవత్సరాల వరకు ఎదగడానికి బాలామృతం, లడ్డూల వంటి పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రోగ నిరోధక శక్తి కూడా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. బిడ్డకు ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆరు నెలల తర్వాత తల్లిపాలు కొనసాగిస్తూ అదనపు ఆహారం మొదలు పెట్టాలని అన్నారు. బిడ్డకు సమయానుకూలంగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలి అని అన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా వీటిని ఎప్పటికప్పుడు సరఫరా చేస్తామని అన్నారు. నిత్యం బాలింతలకు, గర్భవతులకు, చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాలలో భోజన సదుపాయంతో పాటు పాలు, గుడ్లు ఆకుకూరలతో కూడిన పౌష్టికాహారం అందిస్తామని తెలిపారు. వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అపర్ణ, అంగన్వాడీ టీచర్లు జ్యోతి, సుహాసిని, గర్భిణీలు, బాలింతలు పిల్లలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.



# సంస్కృతం భవిష్యత్ తరాలకు అవసరం: డా. మల్లికార్జున్ రావు

## ఉపాధితో పాటు - ఉచిత సంస్కృత శిక్షణ

## యువత సద్వినియోగం చేసుకోవాలి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఏప్రిల్,16):**

"సంస్కృత భాష పాఠ్యాంశంగా మాత్రమే కాకుండా, జీవిత విధానంగా కూడా నిలుస్తుంది. ఇందులో నైతికత, ఆత్మవిశ్వాసం వంటి విలువలు నిక్షిప్తంగా ఉన్నాయి. భవిష్యత్ తరాలకు ఇది ఎంతో అవసరం," అని సామాజిక %-% సాంస్కృతిక పరిశోధనా సంస్థ చైర్మన్ డా. మల్లికార్జున్ రావు పేర్కొన్నారు. బుధవారం వాల్మీకి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. యువతకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో మూడు నెలలపాటు ఉచిత సంస్కృత శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ పూర్తిగా రెసిడెన్షియల్ పద్ధతిలో ఉచితంగా అందించనున్నారు. అభ్యర్థులకు భోజనం, వసతి సదుపాయాలు కలిపి, చదవడం, రాయడం, మాట్లాడడం వంటి సంస్కృత నైపుణ్యాలు నేర్పనున్నారు. శిక్షణ పూర్తి చేసినవారికి నెలకు రూ. 15,000 వేతనంతో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. ప్రతిభ ఆధారంగా ఏడాదిలోపే ప్రమోషన్ అవకాశమూ ఉందన్నారు. లాగే డిగ్రీ, పీజీ స్థాయిలో సంస్కృత కోర్సులు చదివే అవకాశాలు కూడా కల్పిస్తామన్నారు. ఇంటర్ లేదా డిగ్రీ మధ్యలో ఆపిన 18%-%30 ఏళ్ల యువతీ యువకులు ఈ శిక్షణకు అర్హులు. సంస్కృతంపై ఆసక్తి ఉండాలి. ఏదైనా భాష చదవడం, రాయడం వచ్చేవారికి అర్హత ఉంటుందని పేర్కొన్నారు.

రిజిస్ట్రేషన్ చివరి తేది: ఏప్రిల్ 20, 2025

శిక్షణ ప్రారంభం: ఏప్రిల్ 28, 2025

శిక్షణా కేంద్రానికి చేరవలసిన తేది: ఏప్రిల్ 27 సాయంత్రం లోపు

శిక్షణా కేంద్రం:

వాల్మీకి ఆశ్రమం, ఫారెస్ట్ రిడ్జ్ విల్లాస్, ప్లాట్ నం. 61, తిమ్మాయిపల్లి, శామీర్‌పేట్ %-% కీసర రోడ్, సికింద్రాబాద్ %- 500078

(గూగుల్ మ్యాప్స్ లో వాల్మీకీ ఆశ్రమం,తిమ్మాయి పల్లి' అని సెర్చ్ చేయవచ్చు)

వివరాలకు: ఫోన్.నం. 9299709290, 8919456452 లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్కృత ట్రైనింగ్ డైరెక్టర్ టీపోజు బాలాచారీ, సంస్కృత న్యూస్ ఛానల్ డైరెక్టర్ సామల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పెచ్చులూడి పడిన పైకప్పు

## -ఒకటవ తరగతి విద్యార్థినికి తీవ్ర గాయాలు

## -ఎంఈఓ పర్యవేక్షణ లేకపోవడమే అంటున్న ప్రజలు

## -మున్నూర్ సోమవారం పాఠశాలలో ఘటన

**ధారూర్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 16):**



ప్రభుత్వ పాఠశాల పైకప్పు పెచ్చులూడి ఒకటవ తరగతి విద్యార్థిని గాయాల పాలైన ఘటన బుధవారం మండల పరిధిలోని మున్నూరు సోమవారం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని మున్నూర్ సోమారం గ్రామంలో అప్పర్ ప్రైమరీ యుపిఎస్ ప్రభుత్వ పాఠశాల ఉంది. ఏడవ తరగతి వరకు ఉన్న ఈ పాఠశాలలో 83 మంది విద్యార్థులు చదువుతున్నారు 6 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఈ పాఠశాల 1952,1953 సంవత్సరంలో ఒక గదిలతో ప్రారంభమై 1974లో మరికొన్ని అదనపు గదులతో ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ ఆ తర్వాత స్కూల్ ప్రారంభమైంది. అప్పటినుంచి ఇప్పటివరకు పాఠశాలలో కొత్తగా తరగతి గదులు నిర్మించలేదు. పాఠశాల శిధిలావస్థలోకి వెళ్ళింది. ఈ మధ్య పాఠశాలకు పెయింటింగ్ వేయడంతో పాటు ఏసిసి కింద పాఠశాలలో కరెంట్ సౌకర్యం, టాయిలెట్లు రెండు గదులపై స్లాబ్లు నిర్మించినట్లు గ్రామ ప్రజలు,పాఠశాల హెడ్మాస్టర్ సరస్వతి వెల్లడించారు. ఇదిలా ఉంటే బుధవారం ఉదయం 8 గంటలకు ఎప్పటిలాగే విద్యార్థులు పాఠశాలకు హాజ రయ్యారు. ఈ సమయంలో అను కోకుండా ఒకటవ తరగతి గదిలో స్లాబ్ లో గల రాడ్డు ఒకటి సన్నగా అవడంతో ఒక్కసారిగా విరిగి పోయింది. బెంచ్ పై పడి అక్కడ నుంచి ఎగిరి చిన్నారిని శిరీష పై పడటంతో తలపై చెవి వెనుక భాగంలో కాళ్లకు తగిలి గాయా లయ్యాయి. సకాలంలో స్పందించిన పాఠశాల హెడ్మాస్టర్ సరస్వతి జిల్లా కేంద్రంలోని మా శారద హాస్పిటల్కి విద్యార్థినిని తీసుకు వెళ్లి చికిత్స అందించారు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి చిన్నారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గాయాలు తప్ప పెద్ద ప్రమాదం జరగలేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరిన తరగతి గదుల స్థానంలో కొత్త గదులు నిర్మించి విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని వారి తల్లిదండ్రులు కోరుచున్నారు.




# ఉద్యోగుల హక్కుల కోసం తెలంగాణ జేఏసీ మళ్లీ రంగంలోకి సమిష్టి పోరాటానికి సంకల్పం

## ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇక మౌనం కాదు తీవ్ర కార్యాచరణకు ఉద్యోగ సంఘాల హెచ్చరిక

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఏప్రిల్,16):**



తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య ధోరణి, వాగ్దానాల అమలులో జాప్యం నేపథ్యంలో మళ్లీ ఉద్యోగ సంఘాలు ఒక్కటవుతున్నాయి. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశపు హాల్లో బుధవారం జరిగిన, రాష్ట్ర ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. టెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ జేఏసీ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాల ప్రతినిధులతో కూడి ఉద్యోగ హక్కుల రక్షణకు సమిష్టిగా ఉద్యమించేందుకు




సంకల్పబద్ధంగా ముందుకు వెళ్లేందుకు తీర్మానించింది.

**ప్రస్తుత సమస్యలపై తీవ్ర అసంతృప్తి**

జేఏసీ నేతలు మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వానికి పదిహేనునెలలు గడుస్తున్నా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ప్రధానమైన పీఆర్సీ అమలు, డీఏల విడుదల, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయడం వంటి అంశాల్లో ఇప్పటికీ స్పందన లేదన్నారు. అలాగే మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు పెండింగ్‌లో ఉండడం, క్యాష్‌లెస్ ఆరోగ్య కార్డుల అమలు లేకపోవడం, జీపీఎఫ్ జమ ఆలస్యం, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ వంటి అంశాలపై ప్రభుత్వం జాప్యం కొనసాగిస్తున్నదని విమర్శించారు.

**అహేతుక బదిలీలపై తీవ్రంగా అభ్యంతరం**

సాధారణ బదిలీల పేరిట ఉద్యోగులను అహేతుకంగా ఒక చోటు నుంచి మరొక చోటుకు మార్చడం వారి జీవితాల్లో అస్థిరతను కలిగిస్తోందని జేఏసీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు.

**తీవ్ర కార్యాచరణకు సిద్ధం**

ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే, ఉద్యోగ సంఘాలు ఐక్యంగా చట్టబద్ధమైన పోరాట కార్యక్రమాలను చేపడతాయని హెచ్చరించారు. 317 జీవో బాధితుల సమస్య, ఇతర ఆర్థికేతర డిమాండ్ల పరిష్కారాన్ని ప్రభుత్వం అత్యవసరంగా చేపట్టాలన్నారు. ఉద్యోగుల హక్కులు, ఆత్మగౌరవం కోసం మౌనంగా ఉండే పరిస్థితి ఇక లేదని తెలిపారు.

**మేడ్చల్ జిల్లా జేఏసీ కొత్త ప్రతినిధుల బృందం**

ఈ సమావేశంలో కొత్తగా జేఏసీ ప్రతినిధులను ఎన్నుకున్నారు. వారిలో ముఖ్యంగా...చైర్మన్ బి.రవి ప్రకాష్ (టీఎన్జీవో'స్),సెక్రటరీ జనరల్ జి.వినోద్ కుమార్ (టీజీవో'స్),అతిరిక్త సెక్రటరీ జనరల్ వై.రమేశ్వర్ గౌడ్ (పీఆర్టీయూటీఎస్),వైస్ చైర్మన్‌లు, కో-చైర్మన్‌లు, సెక్రటరీలు లాంటి అనేక విభాగాల్లోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు జేఏసీలో చోటు చేసుకున్నారు.

